ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులపై దాడి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ (ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి) వైద్యులపై పేషెంట్ అటెండర్‌లు దాడి చేసిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. వైద్యుల వివరాల ప్రకారం.. సునీత అనే పేషెంట్ ప్రెగ్నెన్సీ సమస్యతో మూడు రోజుల క్రితం ఆస్పత్రిలో అడ్మిట్ అయింది. బుధవారం డీఎన్‌సీ పరీక్ష నిర్వహించాలని మంగళవారం వైద్యురాలు రమ్య నిర్ధారించారు. అయితే బుధవారం ఆమెకు అటెండెంట్‌లు ఎవరూ లేకపోవడంతో వైద్యురాలు రోజువారి విధుల్లో భాగంగా పేషెంట్‌లకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. సుమారు 11.30 ఆమె అటెండర్‌లు వచ్చి వైద్యులపై దుర్భాషలాడుతూ భౌతికదాడికి పాల్పడినట్టు వైద్యులు తెలిపారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యులు డిమాండ్ చేస్తున్నారు. అయితే పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

నవతెలంగాణ

నిజామాబాద్-కామారెడ్డి

1

గురువారం 03 ఆగస్టు 2023


ఆంక్షలు లేకుండా బీడీ కార్మికులందరికీ

జీవన భృతి ఇవ్వాలి

- కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలి
- తెలంగాణ బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



వివరాలు మెయిన్‌లో..



ట్యాంక్ ఎక్కి నినాదాలు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంతో కార్మికుల కుటుంబాల్లో వెలుగులు

- ఎండి, నేను జోడేద్దుగా పనిచేశాం
- 2500 కోట్ల నుంచి 600 కోట్లకు ఆర్టీసీ నష్టాన్ని తగ్గించాం
- ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్



మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీన చేసేందుకు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాల్లో వారి జీవితాల్లో వెలుగులు నింపారని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. గతంలో ఆర్టీసీ వాళ్ళతో పెద్ద సంబంధాలు లేకున్నా, వారి సాధక బాధకాలు తెలుసని, రోజుకు 20 గంటలు పని చేస్తూ, ప్రజలను గమ్యస్థానాలకు తీసుకెళ్లి సురక్షితంగా ఇంటికి చేర్చే బాధ్యత ఆర్టీసీ ఉద్యోగులు తీసుకుంటారన్నారు. అందుకే ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని నానుడి మొదలైంది అన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ ఆర్టీసీ కార్మికులు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ కు బుధవారం నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయం వద్ద ఘన స్వాగతం పలికారు. క్యాంపు కార్యాలయం వద్ద ఆర్టీసీ ఉద్యోగులు పెద్ద మొత్తంలో హాజరై, టాపాసులు కాల్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం పూలమాల శాలువాతో డిపో 1 డిపో 2 ఆర్ ఎం, డి ఎం ఉద్యోగులు సన్మానించారు. మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరిపారు.

ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ఆర్టీసీ చైర్మన్ పదవి కొంత ఇబ్బందికర విషయం అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఆర్టీసీ పగ్గాలు మీరు చేపట్టాలని సిఎం కోరినప్పుడు ఏమి ఆలోచించకుండా ముందుకు సాగనని అన్నారు.ఆర్టీసీ ఉద్యోగులు సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు కష్టపడి, ఇటు నియోజకవర్గాన్ని, అటు ఆర్టీసీని ద్వీపాత్ర అభినయం చేస్తూ విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. 2500 నుంచి 600 కోట్లకు నష్టాన్ని తగ్గించామని ఇంకా తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఎండి సజ్జనార్, నేను జోడెడ్ల లాగా కష్ట పడ్డాం కనుకే ఈ అనితర సాధ్యమైన పని సఫలీకృతం అయిందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు వారు పడే కష్టాలు చూసుకుంటూ ఎలా అధిగమించాలని ఎన్నోసార్లు ఆలోచించామని, కొందరు ఉద్యోగులు తిట్టుకున్న, విమర్శించిన వారి బాధలను అర్థం చేసుకున్నామన్నారు. ఆర్టీసీ యూనియన్ లేక పోవడంతో నా వద్దకు బాధలు చెప్పుకోవడానికి వచ్చిన వారికి కార్మిక నాయకుని పాత్ర వహించి 50 శాతం మేలు చేశామన్నారు. డ్రైవర్లు కండక్టర్లకు చిన్నచిన్న తప్పిదాలకు రిమూవ్ చేసిన సస్పెండ్ చేసిన ప్రతి వాళ్ళను నిజాయితీ ఉంటే వాళ్లను కాపాడడం జరిగిందన్నారు.

ప్రవేట్ పరం చేయకూడదని డిమాండ్ చేసిన బిజెపి వాళ్లు కూడా ఇందులో మతలబు ఉందని మాట్లాడే వారికి సిగ్గు సోయి ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆస్తులు అమ్మి ఉద్యోగులను నడిరోడ్డుపై వేసిన సంగతి మర్చిపోయారా అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కర్ణాటక, ఏపీ నీ పరిశీలించాకే కమిటీ వేసారని, ఫైనల్ నిర్ణయం తీసుకునేది మాత్రం కేసీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి ఏ నిర్ణయం తీసుకున్న ప్రజల కోసం తీసుకుంటారని, అది ఎలాంటి నిర్ణయమైనా ప్రజల కోసమే ప్రజల బాగు కోసమే ఉంటుందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చెప్పినట్టు ఉద్యోగులు, మనం పనిచేయాలని అప్పుడు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఉద్యోగులందరూ తమ బాధ్యతగా భావించి కష్ట పడి సంస్థ కోసం పని చేయాలన్నారు. ప్రతి ఒక్క ప్రయనికుణ్ణి గమ్యస్థానాలకు చేరుస్తూ సురక్షితంగా ఇంటికి చేర్చే బాధ్యత కలిగిన వ్యక్తులు ఆర్టీసీ వారు అన్నారు. కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జెడ్పిటీసి జగన్మోహన్, ఆర్ఎం జానీరెడ్డి, డిప్యూటీ ఆర్ఎంలు సరస్వతి, శంకర్, ఒకటో డిపో డిఎం ఆనంద్, రెండవ డిపో డిఎం వెంకటేష్, బోధన్ శ్రీనివాస్, బాన్సువాడ సదాశివ్, ఆర్మూర్ శ్రీనివాస్, కామరెడ్డి మల్లేష్, పిఓ పద్మజ, అంజన్న, టీఎంయూ ఆర్టీసీ శ్రీనివాస్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

వాటర్‌ట్యాంక్ ఎక్కిన జీపీ కార్మికులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఎల్లారెడ్డి మండల జిపి కార్మికులు బుధవారం స్థానిక మున్సిపాలిటీ ఆఫీసులోని వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము గత కొన్నిరోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రభుత్వం స్పందించి వెంటనే తమ డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ జీవన్, పోలీసులు సకాలంలో చేరుకొని వారికి సముదాయించటంతో వారు వాటర్ ట్యాంక్ నుంచి కిందకు దిగారు. నిరసనలో జిపి కార్మికులు లక్ష్మయ్య, సాయిలు , శ్రీకాంత్, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల మందపై చిరుతపులి దాడి



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల పరిధిలోని హజీపూర్ సమీపంలో అటవీప్రాంతంలో గొర్రెల మందపై మంగళవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో చిరుతపులి దాడి చేసింది. తండాకు చెందిన రైతు లునావత్ రాంచందర్‌కు చెందిన ఒక గొర్రె మందలో కనిపించకపోవడంతో చుట్టూ పక్కల వెతికిన దొరకలేదు. దీంతో బుధవారం ఉదయం అటవీప్రాంతంలో గాలించగా.. గొర్రె కళేబరం లభ్యమైంది. చిరుపులి దాడి చేసి చంపినట్టు బాధితుడు తెలిపాడు. కొన్ని రోజుల నుంచి చిరుత పులి అటవీ సమీపంలో ఉన్న హజీపూర్ తండా, తిమ్మాపూర్ తండా గ్రామాలలో సంచరిస్తోందని గొర్రెలు,ఆవుల కాపరిలు చెబుతున్నారు. అడుగుజాడలు పెద్దవిగా ఉండడంతో పులి సంచారిస్తుందని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఫారెస్టు అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లాకు కొత్త తహసీల్దార్లు

- వివిధ జిల్లాల నుంచి 23 మంది నిజామాబాద్‌కు బదిలీ

నవతెలంగాణ-నిజామాబాద్

నిజామాబాద్‌కు జిల్లా వ్యాప్తంగా 23 మండలాలకు తహసీల్దార్‌లను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీజోన్-1 పరిధిలో నిర్మల్, జగిత్యాల, రాజన్నసిరిసిల్లా, కామారెడ్డి జిల్లాల నుంచి పలువురు తహసీల్దార్‌లను నిజామాబాద్ జిల్లాల్లోని వివిధ మండలాలకు బదిలీ చేశారు. నిజామాబాద్ జిల్లా నుంచి ఇది వరకు తహసీల్దార్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే.

క్ర.సం పేరు	పనిచేసిన జిల్లా	పోస్టింగ్(మండలం)
1. పి.వెంకట రమణ	నిర్మల్	భీంగల్
2. జె.అనురోధ్	నిర్మల్	నిజామాబాద్ రూరల్
3. ఎంఏ కలీం	నిర్మల్	జక్రాన్‌పల్లి
4. శ్రీకాంత్ గుండల్‌వార్	నిర్మల్	ఆర్మూర్
5. బి.ప్రభాకర్	నిర్మల్	కోటగిరి
6. అడప శ్రీధర్	నిర్మల్	బాల్కొండ
7. దయ్య సుజాత	జగిత్యాల్	కమ్మర్‌పల్లి
8. మాదేశి రాజేందర్	జగిత్యాల్	డిచ్‌పల్లి
9. బి.రవీందర్‌రావు	జగిత్యాల్	సిరికొండ
10. ఎమ్‌డి యూసఫ్	జగిత్యాల్	ఏర్గట్ల
11. ఎండి. అబ్దుల్ మాజిద్	రాజన్నసిరిసిల్లా	మోర్తాడ్
12. బి.మధుసూదన్‌రెడ్డి	రాజన్న సిరిసిల్లా	వర్ని
13. కె.రవీకాంత్	రాజన్న సిరిసిల్లా	నిజామాబాద్‌సౌత్
14. పి.మునిందర్	రాజన్న సిరిసిల్లా	నిజామాబాద్ నార్త్
15. తఫ్జూల్ హుస్సేన్	రాజన్న సిరిసిల్లా	మోపాల్
16. మున్నూరి నారాయణ	కామారెడ్డి	చందూర్
17. కె.గంగాధర్	కామారెడ్డి	బోధన్
18. కె.ధన్వల్	కామారెడ్డి	నవీపేట్
19. పి.ఆనంద్‌కుమార్	కామారెడ్డి	నందిపేట్
20. జె.వెంకట్‌రావు	కామారెడ్డి	ఇందల్‌వాయి
21. కె.మోతీసింగ్	కామారెడ్డి	ఎడపల్లి
22. ఎస్. వెంకటేశం	మెదక్	రుద్రూర్
23. బి.మాలతి	సంగారెడ్డి	ధర్పల్లి

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- రైతు కూలీసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అధిక వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ శోభన్ డిమాండ్ చేశారు. గత 15 రోజుల్లో జిల్లాలో కురిసిన అధిక వర్షాలకు 70 వేల ఎకరాలు పంటలు నీటమునిగాయని కొన్ని చోట్ల ఇసుక మేటలు ఏర్పడ్డాయని, దీంతో చిన్న సన్నకారు రైతులు దీనాస్థితిలో ఉన్నారని తెలిపారు. అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం తక్షణం ఎకరాకు రూ. 20 వేల ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం బృందం జిల్లా వ్యవసాయ కార్యాలయం లో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ మాట్లాడుతూ.. అధిక వర్షాలకు, వరదలకు రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాల్లో పంటలు మునిగిపోయాయని ప్రభుత్వం యుద్ధ ప్రతిపాదికన జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన పంటలకు ఆహార ధాన్యాలు అయితే ఎకరాకు 10 వేల రూపాయలు, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.20,000లు చెల్లించాలని డిమాండ్ చేశారు. అధిక వర్షాలు, వరదల వలన పత్తి, వరి, మొక్కజొన్న, కూరగాయలు, సోయా, వేరుశనగ, కంది, పెసర, పంటలు మునిగి పోయాయని అన్నారు. రాష్ట్రంలో పంటల బీమా లేకపోవడం వల్ల రైతులకు భరోసా లభించడం లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వలన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పుల వల్ల ఏటా లక్షల ఎకరాల్లో పంటల నష్టం జరుగుతుందని అన్నారు. ఇందులో కౌలు రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందని అన్నారు. తక్షణం వ్యవసాయాధి కారులు, రెవెన్యూ అధికారులు జరిగిన నష్టాలపై అంచనా వేసి కేంద్ర బృందాన్ని పిలువాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాలకు పరిహారం చెల్లించడానికి 15వ ఫైనాన్స్ కమీషన్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వం జరిగిన నష్టంపై స్పందించకపోతే రైతాంగాన్ని కూడగట్టుకొని నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్, ఏఐకెఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

ఎన్‌పీహెచ్‌ఏ(ఎఫ్)లను రెగ్యులర్ చేయాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో డీఎంఅండ్‌హెచ్‌వోకు సమ్మె నోటీసు అందజేత



కామారెడ్డిలో వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, సిబ్బంది

నవతెలంగాణ-కామారెడ్డి(తాద్వాయి)

వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న ఎన్‌పిహెచ్‌ఏ (ఎఫ్) లను రెగ్యులర్ చేయాలని , నోటిఫికేషన్ 2/2023 రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ యూనైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో డీఎంఅండ్‌హెచ్‌వో లక్ష్మణ్‌సింగ్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో నూతనంగా పోస్టుల భర్తీ చేయడానికి వేసిన నోటిఫికేషన్ వెంటనే రద్దుచేసి ఇప్పటికే కాంట్రాక్టు ఉద్యోగులుగా ఉన్న వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. గతంలో వీరంతా డీఎస్సీ ద్వారా రూరల్ రిజర్వేషన్, రోస్టర్, మెరిట్ ప్రకారం ఎంపికై పనిచేస్తున్నారని, కానీ మళ్లీ పరీక్ష రాయాలని అనడం సరకాదన్నారు. వీరిని సీనియార్టీ ప్రకారం ఖాళీగా ఉన్న పోస్టులలో భర్తీ చేయాలని కోరారు. అలాగే జీతభత్యాలు, ఇతర సమస్యలు చాలా ఉన్నాయని, వాటి పరిష్కరించాలని, లేకుంటే ఆగస్టు 15 నుంచి యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం లక్ష్మి సిహెచ్ దీవెన ,బి లక్ష్మి ,ఎల్ రజనీత ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్ :తెలంగాణ యూనైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో డీఎంఅండ్‌హెచ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాకార్యదర్శి నూర్జహాన్, యూనియన్ కార్యదర్శి పుష్ప, నాయకులు కవిత, జ్యోతి, రజిత, వనిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే చేతివృత్తుల సంక్షేమం

- లక్ష రుణ పంపిణీలో విప్ గంపగోవర్ధన్



రుణ చెక్కులు అందజేస్తున్న విప్, కలెక్టర్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి(తాద్వాయి)

బి.సి. కుల, చేతి వృత్తుల కుటుంబాలలో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. బుధవారం కామారెడ్డి ఐ.డి.ఓ.సి. లోని సమావేశ మందిరంలో కామారెడ్డి నియోజకవర్గ బి.సి. లబ్దిదారులకు లక్ష రూపాయల చొప్పున 300 మందికి 3 కోట్ల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల వృత్తులను కాపాడేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని అన్నారు. మత్స్యకారులకు వంద శాతం రాయితీపై చేప పిల్లల పంపిణీ, వాటి విక్రయానికి వాహనాలు అందజేశారని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన బి.సి. కుల, చేతి వృత్తిదారులకు ఇలాంటి పూచికత్తు లేకుండా పూర్తిగా ఉచితంగా ఇస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. ప్రతి నెల నియోజక వర్గం వారీగా 300 మంది చొప్పున లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాల ద్వారా రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని, బీహార్, ఉత్తర్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం మన రాష్ట్రానికి వస్తున్నారని అన్నారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా బి.సి. లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం ద్వారా అర్హులైన లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. లబ్దిదారులు ఉచితంగా డబ్బులు వస్తున్నాయని దుబారా చేసుకోకుండా తాము చేస్తున్న వృత్తి నైపుణ్యానికి సంబంధించి పనిముట్లు కొనుగోలు చేసుకొని యూనిట్లను సమర్థవంతంగా నిర్వహించుకొని ఇతరులకు స్ఫూర్తి దాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఇద్దరు, ముగ్గురు కలిసి కూడా పెద్ద యూనిట్ ను నెలకొల్పుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఇది నిరంతర ప్రక్రియ అని, రానివారు నిరాశకు లోనుకావద్దని, ప్రతి నెల అర్హులైన వారిని ఎంపిక చేసి దశల వారీగా ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. అనంతరం లబ్దిదారులకు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, కలెక్టర్ జితేష్ వి పాటిల్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు బి.సి. అణగారిన వర్గాల అభ్యున్నతిని అవిరాళకృషి చేసిన జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబొద్దీన్, జెడ్ పి వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇందు ప్రియ, జిల్లా బి.సి. అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎం.పి.పి లు, జెడ్ పి టి సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మా ఊర్లకు రావొద్దు

- ముంపు బాధితుల పేరిట రూరల్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వెలిసిన ఫ్లెక్సీలు



సాలు బాపు.. సెలవు బాపు అంటూ వెలిసిన ఫ్లెక్సీ

నవతెలంగాణ-మోపాల్

'మా ఊరిని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తావని అనుకున్నాము. కానీ గూగుల్ మ్యాప్‌లోనే లేకుండా చెయ్యాలనే చూస్తావా బాపు' అంటూ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు వ్యతిరేకంగా మంచిప్ప గ్రామంలో బుధవారం ఫ్లెకీ వెలిసింది. ప్రాణహిత చేవేళ్ల పాత డిజైన్-కాళేశ్వరం రీ డిజైన్‌లో ఆయకట్టులో ఎటువంటి మార్పు లేకున్నా 10 వేల మందిని జల సమాధి చేస్తావా అంటూ ప్రశ్నిస్తూ మంచిప్ప, అమ్రాబాద్, బైరాపూర్, 9 తండాల ప్రజల పేరిట ఫ్లెక్సీ వెలిసింది. పాత డిజైన్ ప్రకారమే పనులు చేయించాలని, లేకుంటే మా ఊర్లల్లోకి రానివ్వబోమని, అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరిస్తామని, 200 మందితో నామినేషన్‌లు వేయించి ఓడిస్తామని ఫ్లెక్సీలో పేర్కొన్నడం గమనార్హం.

వ్యాధుల నివారణపై ఇంటింటా అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

వర్షాకాలంలో నీటి నిల్వల వల్ల దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, బోధకాలు, మెదడువాపు వంటి వ్యాధులు సంభవిస్తాయని, కాబట్టి వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలను అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుదర్శనం అన్నారు. పట్టణంలోని ఏరియా ఆసుపత్రి నందు డివిజన్ స్థాయి వైద్యాధికారులు, సూపర్వైజర్ స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. 19 ఏండ్ల లోపు పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రమేష్, డివిజన్ వైద్యాధికారులు, సూపర్వైజర్ అంగన్వాడి ఏ సిడిపిఓ జ్యోతి, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

పోడు భూములకు సైతం పథకాల అమలు

ఎమ్మెల్యే సురేందర్



పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పోడు పట్టాలు అందజేసి లంబడా కుటుంబాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపారని ఎమ్మెల్యే సురేందర్ అన్నారు. గాంధారి మండలానికి చెందిన 102కి, రాజంపేట్‌కు చెందిన 50 మంది లబ్ధిదారులకు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బుధవారం పోడు భూముల పట్టాలను పంపిణీ చేశారు. 10 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు.

అనం తరం ఎమ్మెల్యే మాట్లా డుతూ పోడు పట్టాలు పొందిన ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్, రైతు బంధు పథకాలను వర్తింపజే స్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ను వివరించారు. అంతకుముందు ఆర్డీఓ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ అటవీ భూమిని చదును చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ,గాంధారి జెడ్పీటీసీ శంకర్ నాయక్,ఎల్లారెడ్డి ఆర్డీవో రమేష్ రాథోడ్, ఎల్లారెడ్డి బిఆరెస్ మండల అధ్యక్షుడు జలందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అధిములం సతీష్, సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింహులు, వెల్లుట్ల సొసైటీ చైర్మన్ పటేల్ సాయిలు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పరిశీలన

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బస్ స్టాండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను ఎమ్మెల్యే జాజల సురేందర్ బుధవారం పరిశీలించారు. పనులలో నాణ్యత లోపం లేకుండా చూడాలని, వీలైనంత త్వరగా పూర్తి చేసి అందు బాటులోకి తీసుకురావాలని సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు.

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షులు వి. దత్తాహరి అన్నారు.బుధవారం తెలంగాణ యూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాహరి మాట్లాడుతూ రెగ్యులరైజ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 12 యూనివర్సిటీ చెందిన కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని విన్నవించారు. యూనివర్సిటీల్లోని ఉపాధ్యాయులు ఎన్నీల్డ్, పిహెచ్డి పబ్లికేషన్స్ టీచింగ్ అనుభవం ఉన్నవారే ఉన్నారని తెలిపారు. కార్యక్రమం లో డాక్టర్ శరత్ ,డాక్టర్ గోపి రాజ్, డాక్టర్ జలంధర్ ,డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ డానియల్, డాక్టర్ గంగ కిషన్, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ కిరణ్ రాథోడ్, డాక్టర్ జోష్న, డాక్టర్ అప్పన్న, డాక్టర్ స్వామి రావు, డాక్టర్ బి.ఆర్ నేత పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులను ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-ఏర్గట్ల



శుభకార్యాల కోసం, విహార యాత్రల కోసం అతి తక్కువ ధరలకు టీఎస్ ఆర్టీసీ అద్దె ప్రాతిపదికన అందిస్తున్న బస్సులను సద్వినియోగం చేసుకోవాలని బస్ విలేజ్ ఆఫీసర్ రవీంధర్ అన్నారు. గుమ్మిర్యాల్ గ్రామంలో ఆర్టీసీ అందిస్తున్న సేవలను గురించి ప్రజలకు వివరించారు అలాగే వికలాంగులకు, విద్యార్థులకు ఇస్తున్న బస్ పాస్ వివరాల గురించి గుమ్మిర్యాల్ సర్పంచ్ సోమ రాజారెడ్డికి తెలిపారు. టి-9 టికెట్ గురించి వివరిస్తూ... సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని కోరారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్
- విద్యావికాసానికే తొలిమెట్టు
- మండల విద్యాధికారి ఆంధ్రయ్య

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి/కమ్మర్‌పల్లి



జక్రాన్‌పల్లి : మాట్లాడుతున్న డీఈవో దుర్గాప్రసాద్

విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ అన్నారు. మండలకేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం తొలిమెట్టు ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని, వారికి మంచి క్రమశిక్షణ అలవాట్లు నేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శ్రీ ఎం.శ్రీనివాస్ , మండల నోడల్ అధికారి శ్రీ రవీందర్ , శ్రీరాములు, జీవన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠ్యాంశాలు బోధించాలనే ఉద్దేశంతో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో గతేడాది ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్యక్రమం సత్ఫలితాలు సాధించిందని మండల విద్యాధికారి ఆంధ్రయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ బడుల్లో సులభ బోధనకు ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గతేడాది సత్ఫలితాల సాధనతో విద్యాశాఖ నేటి నుంచి 8 వరకు ఈ కార్యక్రమాన్ని ఈ విద్యాసంవత్సరంలో కూడా కొనసాగించాలని నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగానే శిక్షణ ఇచ్చేందుకు జిల్లా విద్యాశాఖాధి కారి నేతృత్వంలో కార్యాకరణ రూపొందించా రన్నారు. ఉపాధ్యా యులకు తెలుగు, గణితం, ఇంగ్లిష్ సబ్జెక్టులపై శిక్షణ ఉన్నట్లు తెలిపారు. 2,3 తేదీల్లో తెలుగు, ఉర్దూ, 4,5 తేదీల్లో గణితం 7,8 తేదీల్లో ఆంగ్లం సబ్జెక్టులపై శిక్షణ ఇచ్చేందుకు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు.

మండలానికి ఆరుగురు ఆర్పీలు

రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్ల(ఆర్పీ)తో ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు ఆంధ్రయ్య తెలిపారు. ఇందుకు ఒక్కో మండలానికి ఆరుగురు చొప్పున రీసోర్స్ పర్సన్లను కేటాయించడం జరిగిందన్నారు. శిక్షణలో విద్యార్థులకు సులభంగా బొమ్మల రూపంలో పాఠాలు బోధించడం తదితర అంశాలతోపాటు ఉపాధ్యాయులకు నూతనంగా వచ్చిన హ్యాండ్ బుక్స్‌పై శిక్షణ ఇస్తారన్నారు. రోజూవారీ బోధన ప్రణాళికలు, పీరియడ్ ప్రణాళికలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎం)పై శిక్షణ ఉంటుందని తెలిపారు. తరగతి గతిలో 45నిమిషాలు బోధన, 45నిమిషాలు అభ్యాసన కృత్యాల సాధన చేయించాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులకు కూడా వర్క్‌బుక్స్ వచ్చినట్లు వివరించారు. తొలిమెట్టులో భాగంగా శిక్షణ అనంతరం వారంలో 5రోజులు విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన చేయగా 6వ రోజు విద్యార్థులతో మూల్యాంకనం చేయించాల్సి ఉంటుందని తెలిపారు. రెండు రోజులు తెలుగు, రెండు రోజులు ఇంగ్లిష్, రెండు రోజులు గణితం సబ్జెక్టులపై శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. శిక్షణకు సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్ గా కనక గంగాధర్, మండల నోడల్ ఆఫీసర్, తెలుగు రిసోర్స్ పర్సన్స్ గా చంద్రశేఖర్, రాజు, గణిత రిసోర్స్ పర్సన్స్ గా పసుపుల ప్రసాద్, సంతోష్, ఆంగ్లం రిసోర్స్ పర్సన్స్ గా ఇమాముద్దీన్ వ్యవహరిస్తున్నారని ఎంఈఓ తెలిపారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ



పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బుధవారం పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలను సర్పంచ్ ధరణి, ఎంపీపీ శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉత్తీర్ణులు కావాలని అన్నారు. ఈ సంవత్సరం నోట్ బుక్స్ కూడా పంపిణీ చేస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ అన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువాలనుకుంటున్న విద్యార్థులు ఈ నెల 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకొని కళాశాలలో అడ్మిషన్ పొందాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టాలి



కమ్మర్‌పల్లి : మాట్లాడుతున్న అంగన్‌వాడీ టీచర్లు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/ఏర్గట్ల/నిజామాబాద్‌రూరల్

మండలంలోని ఉప్లూర్‌లో బుధవారం భీంగల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు తల్లిపాలు చిన్నారులకు పట్టాల్సిన ఆవశ్యకతను, తల్లిపాల ప్రాముఖ్యతపై అంగన్వాడి టీచర్లు అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలోపే చిన్నారులకు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలన్నారు. పోషక విలువలు ఉన్న తల్లిపాలు తప్పనిసరిగా తాగించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలామృతం గురించి తల్లులకు వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అంజలి దేవి, పద్మ, శోభ, సరిత, ఏఎన్ఎం అరుణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏర్గట్ల: తొర్తి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ టీచర్లు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు ప్రేమలత, శైలజ మాట్లాడుతూ... అప్పుడే పుట్టిన శిశువులకు తల్లిపాలు తాగించడం ముఖ్యమని, తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్:ముర్రుపాలు తల్లి, శిశువుకు ఎంతో మేలు అని సిడిపిఓ అధికారిణి సౌందర్య అన్నారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని కొత్తపేట, గొల్లగుట్ట తాండలో తల్లి పాల ప్రాముఖ్యతను గర్భిణి లకు, మహిళలకు అవగాహన కల్పించారు. శిశువులకు గంటలోపు మూర్రుపాలు పట్టించాలని, తద్వారా శిశువుకు రోగ నిరోదక శక్తి పెరగుతుందని, సులువుగా జీర్ణం అవుతుందని అన్నారు. డయేరియా, న్యూమోనియా, ఆస్తమా, ఊబకాయం వంటి పలు వ్యాధులతో మరణించే పిల్లల సంఖ్య తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి అని అన్నారు. తల్లు లలో రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందని వివరించారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే పట్టించాలని సూచించారు. ఆరునెలలు నిండిన పిల్లలకి అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సీతా కుమారి, సర్పంచులు, హెల్త్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

చంద్ర శేఖర్ కాలనీలోని 6, 7 సెంటర్లలో నిర్వహించిన తల్లిపాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ నందిని, కార్పొరేటర్, హెల్త్ సూపర్ వైజర్ యశోద, ఎఎన్ఎమ్ సావిత్రి, కవిత, శివ నంద, ఆశ వర్కర్ శ్రీలత పాల్గొన్నారు,

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా జెస్సు అనిల్ కుమార్



నవతెలంగాణ-ఆర్మూర్

బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా అనిల్ కుమార్‌ను నియమించినట్టు బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. బిజెపి పట్టణ అధ్యక్షుడిగా పార్టీకి చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని జెస్సు అనిల్ కుమార్ ను జిల్లా అధికార ప్రతినిధిగా నియామకంచేస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు బస్వ లక్ష్మి నర్సయ్య నియామక ఉత్తర్వులను బుధవారం జారీ చేశారని పేర్కొనారు. ఈ నియామకానికి కృషి చేసినటువంటి ఎంపీ ధర్మపురి అరవింద్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, బిజెపి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ అల్జాపూర్ శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దోళ్ల గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు బస్వలక్ష్మి నర్సయ, ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహ రెడ్డి, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ- నవీపేట్

మండలంలోని బినోల గ్రామంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే షకీల్ అమీర్ చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం చేశారు. 79 కోట్ల 89 లక్షల 50 వేల బడ్జెట్ కేటాయించి బినోల లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ప్రోసిడింగ్ ఇచ్చిన సందర్భంగా రైతులు బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ వైస్ చైర్మన్ బాబర్ మాట్లాడుతూ బినోల గ్రామస్తుల చిరకాల కోరిక బినోల లిఫ్ట్ ఇరిగేషన్ ను మంజూరు చేసిన సీఎం, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఇరిగేషన్ మంత్రిగా చేసిన సుదర్శన్ రెడ్డి దృష్టికి లిఫ్ట్ విషయమై పలుమార్లు తీసుకెళ్లిన స్పందించకుండా తన సొంత ఊరు సిరన్‌పల్లికి లిఫ్ట్ మంజూరు చేసుకున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో గ్రామంలో అఖండ మెజార్టీ వచ్చేలా కృషి చేస్తామని సర్పంచ్ పితాంబర్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మ విజయ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు లక్ష్మణ్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు మోహన్, సీనియర్ నాయకులు తొంటి రవి, కైసర్, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- మాలమహానాడు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గ్రామ పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్నామని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు అనంపల్లి ఎల్లయ్య అన్నారు. బుధవారం స్థానిక ఆర్అండ్బి గెస్ట్ హౌస్ లో మిడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న 12,763 గ్రామ పంచాయతీల్లో సుమారుగా 50వేల పై చిలుకు కార్మికులకు సంఘీభావం తెలుపుతున్నామని, వారికి ప్రభుత్వం జీవో నెంబర్ 60 ప్రకారం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి నాంది వినయ్, ఉపాధ్యక్షులు బత్తుల కిష్టయ్య, సాలుంకే విజయ్, దయానంద్ సొన్ కాంబ్లీ, నగర కార్యదర్శి బట్టి గంగాధర్, నగర కమిటీ సభ్యులు రాంచందర్, స్వామి, కిషన్, అభిమాన్, జగన్, డివిజన్ అధ్యక్షులు తలారి సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే అరెస్టులు చెయ్యడం సిగ్గుచేటు

నవతెలంగాణ-కంఠేశ్వర్



కేంద్రదిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కారానికి ఎన్ఈపి-2020 రద్దు చేయాలని చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్టులు చేసినదానికి నిరసనగా గిరిరాజ్ కళాశాల గేట్ వద్ద బుధవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం (ఎన్ఈపి-2020) నూతన జాతీయ విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పి పేద విద్యార్థులను చదువుకు దూరం చెయ్యడం ఏ రకంగా సబ్కా సాత్ సబ్కా వికాస్ అవుతుందో కేంద్ర ప్రభుత్వమే చెప్పాలని డిమాండ్ చేశారు. ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేసి, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయించటం ఎంత వరకు సబబు అని అన్నారు. ఈఎన్ఈపి-2020లో 4 సంవత్సరాల డిగ్రీ విద్య వల్ల డ్రాప్ ఔట్స్ పెరిగే అవకాశం ఉందని తెలిపారు. పీహెచ్డీ స్కాలర్స్ ఇచ్చే ఫెలోషిప్ గురించి గానీ, రిజ్వేషన్లపై గానీ ఎన్ఈపి స్పష్టత లేకపోవడం సిగ్గు చేటని అన్నారు. నూతన విద్యావిధానాన్ని రద్దు చేసే వరకు ఆందోళనా కార్యక్రమాలు చేస్తామని, పార్లమెంట్ భవాన్నని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు. విద్యారంగంలో ఉన్న డొల్లతనం బయటపడు తుందని భయంతో విద్యార్థి, మీడియా, రాజకీయ నాయకులను విద్యాసంస్థల్లో రానివ్వకూడ దని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం అప్రజాస్వామి కమైన చర్య అని అన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి పోషమైన మహేష్, నగర అధ్యక్షులు విశాల్, నగర ఉపాధ్యక్షులు దీపిక, గణేష్, సందీప్ నాయకులు గణేష్, సంతోష్, లక్ష్మణ్, మణికంఠ, రాజన్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే జీవనభృతి

- తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/డిచ్‌పల్లి



డిచ్‌పల్లి: పాలాభిషేకం చేస్తున్న నాయకులు

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్త పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీడీ కమిషన్ దారులకు రూ. 2016 జీవనభృతిని ప్రకటించడం జరిగిందని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నిజామాబాద్ జిల్లా కోశాధికారి వి.సత్తక్క అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అదేవిధంగా బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులందరికీ రూ.2016 జీవన భృతి అమలు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బీడీ కార్మికులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:ఇందల్ వాయి మండలంలోని గన్నారం గ్రామంలో హెచ్‌పి సెంటర్, పికెటిపి సెంటర్ లకు చెందిన బీడీ టేకేదార్లు ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చిత్రపటాలకు డిచ్ పల్లి, ఇందల్ వాయి మండలాల పరిధిలోని టేకే దారుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టేకేదార్ యూనియన్ అధ్యక్షులు వైకుంఠం, చింతకింది దాస్, బీఆర్ఎస్ ఇందల్ వాయి మండల అధ్యక్షులు చిలువెరి గంగాదాస్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం టేకేదార్లకు 2016 రూపాయల పెన్షన్ అందజేస్తామనడం సంతోష దాయకమన్నారు. కార్యక్రమం టేకేదర్లు సామల రాజేష్, సంపత్, శ్రీహరి, సాయన్న,జె సాగర్, గురుపాదం, పవన్ కళ్యాణ్, మల్లాపూర్ సాగర్, జాగృతి అధ్యక్షులు గంగాధర్ గౌడ్, రైతు నాయకులు కుంట రామిరెడ్డి, యువ నాయకులు రాకేష్ కుమార్ పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మండలంలోని చౌటుపల్లి రాథోడ్ వాగు ప్రాజెక్టు వద్ద బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. రాథోడ్ వాగు అలుగు వద్ద రూ. 19లక్షలతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం పూర్తవడంతో వర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మారు శంకర్ మాట్లాడుతూ వాగు వద్ద బ్రిడ్జి నిర్మాణం వల్ల రైతులు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు ప్రాజెక్టు కట్టపైకి చేరడానికి ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. అలుగు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ప్రశాంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కుంట ప్రతాపరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరెల్లి నవీన్ గౌడ్, రైతుబంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్ కొమ్ముల రాజేందర్, పార్టీ సీనియర్ నాయకులు బట్టు అశోక్, యాల్ల భూమేశ్వర్, డాక దుర్గాప్రసాద్, బద్దం లోకేష్, గడ్డం రాజేశ్వర్, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న పంటలు పరిశీలన

నవతెలంగాణ-ఏర్గట్ల/కమ్మర్‌పల్లి

అధిక వర్షాల వల్ల పాడైన సోయాబీన్, మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ మండల ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. వర్షంవల్ల పంటలలో నీరు నిలిచి ఉంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..ఎలాంటి మందులు వాడాలో రైతులకు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేంధర్ రెడ్డి,జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్,రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు సున్నపు అంజయ్య,జిల్లా మెంబర్ నెరేళ్ళ లింగారెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ బర్మ చిన్న నర్సయ్య,గ్రామ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బద్దం ప్రభాకర్, తడపాకల్ సర్పంచ్ పత్తిరెడ్డి ప్రకాష్, తదితరులు ఉన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు బుధవారం పరిశీలించారు. భారీ వర్షాలతో వచ్చిన వరదలకు పొలలలో ఇసుక మేటలు వేశాయని అధికారులు తెలిపారు. వర్షాలకు కొట్టుకొని పోయిన పంట పొలాలను కమ్మర్ పల్లి, నాగపూర్ గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు రమేష్, రవి పంట నష్టం వివరాలను సర్వే చేశారు. వివరాలు జిల్లా వ్యవసాయ కార్యాలయానికి పంపిస్తామని సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు పాలెపురవి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులపట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వీడనాడాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి రమేష్ బాబు
- కాంగ్రెస్ నాయకులు మద్దతు

నవతెలంగాణ-నందిపేట్/మాక్లూర్/కమ్మర్‌పల్లి



మాక్లూర్ : మాట్లాడుతున్న రమేష్‌బాబు



నందిపేట్ : మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

పంచాయతీ కార్మికులపట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విడనాడి వారి డిమాండ్లను నెరవేర్చాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్‌బాబు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న గ్రామపంచాయతీల కార్మికులకు సంఘీభావం ప్రకటించి సిపిఎం జిల్లా కార్యదర్శి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్‌బాబు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సమస్యలను చర్చించి పరిష్కార దిశగా ఆలోచించాలని తెలిపారు. లేకుంటే గ్రామీణ ప్రాంతాల్లో అపరిశుభ్రత పెరిగి ప్రజల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని, దానికి ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తుందని అందుకు జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు కార్యక్రమంలో గ్రామపంచాయతీ నందిపేట్ మండల నాయకులు నాగ స్వామి, అశోక్, బాబన్న నరసయ్య, మురళి ,రంజిత్ రమేష్ తదితరులతోపాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సిబ్బంది సమ్మెకు నందిపేట్ మండల కాంగ్రెస్ కమిటీ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు మంద మహిపాల్ మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే గ్రామపంచాయతీ కార్మికులు సిబ్బంది కీలకమని అన్నారు. వారి డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మెకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెంట ఇంద్రుడు, వైఎస్ గంగాధర్, గాదె శ్రీనివాస్, మంగళారం దుక్కన్న, దేవదాస్ గౌడ్, బైండ్ల ప్రశాంత్ సంజీవ్, దమ్మాయి శీను, బలగం దశరథ్, పీరాజ్, నాగరాజు, తిమ్ముల పోశెటి, రెడ్డి గారి నిఖిల్, ఎర్రం పవన్, బండల సందీప్, యాదవ్, కమ్మ శంకర్ పాల్గొన్నారు.

మాక్లూర్:మండల కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న పంచాయతీల కార్మికులకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు సంఘీబావం ప్రకటించారు. పంచాయతీ కార్మికులు 28రోజుల నుండి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంవల్లే గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొంటుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ మండల నాయకులు బాలకిషన్, బాలరాజు, ప్రశాంత్ నర్సారెడ్డి, శ్రవణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు చెవిలో పువ్వుతో తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షుడు వెంకటరమణ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచడంతోపాటు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలి అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను కార్యదర్శులుగా నియమించాలని కోరారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 25 లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కారోబార్లు భరత్, తలారి రాజేశ్వర్, బాజే సాహెబ్, సురేష్, నరేందర్, పంచాయతీ సిబ్బంది కొండ పోచయ్య, గంగా పోచయ్య, గంగ సాయిలు, సాధిరేం నర్సయ్య, కౌడనర్సు పాల్గొన్నారు.

నట్టల నివారణతో పశువుల పెరుగుదల

నవతెలంగాణ-సిరికొండ



సిరికొండ: నట్టల నివారణ మాత్రలు వేస్తున్న పశు వైద్యులు

పశువులలో ఉండే నట్టలు నివారిస్తే, వాటిలో త్వరితగతిన పెరుగుదల సాధ్యమవుతుందని మండల వైద్యాధికారి బాబురావు తెలిపారు. మండలంలోని రావుట్ల, న్యావనంది గ్రామాలలో ఆవులకు, గేదెలకు నట్టల నివారణ మాత్రలు బుధవారం పంపిణి చేశారు. ఈ మాత్రల వల్ల పశువులలోని నట్టలు పడిపోయి, అవి తీసుకున్న ఆహారం తొందరగా జీర్ణం అవుతుందని, పశువుల ఎదుగుదల త్వరితగతిన చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యధికారి కె. బాబురావు, వైస్ ఎంపిపి తోట రాజన్న, వెటర్నరీ అసిస్టెంట్ చంద్ర శేఖర్. మేకల శ్రీనివాస్, సతీష్. పశుమిత్రలు రంజిత్, మౌనిక, మమత పాల్గొన్నారు.

మాక్లూర్: మండలంలోని మదన్ పల్లి గ్రామంలో పశువులకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం పశువైద్యులు డా. కిరణ్ దేశ్ పాండే, డా. ఉమామ సెహర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. రైతులు తప్పకుండా నట్టల నివారణ మందులు వేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్ గౌడ్, ఎంపిటిసి ఒడ్డెన్న, పశువైద్య సిబ్బంది విఎల్ఓ టి. వినీత, జేవిఓ గంగజమున, విఏ పాషా, ఆఫీస్ సబార్డినేట్స్ శ్రీనివాస్, సజ్జత్ , గోపాల మిత్రులు బేగ్ , దిలీప్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వం బాలికల పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను సీహెచ్ఓ మారుతి విద్యార్థులకు అందజేశారు. మారుతి మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పాటించాలని, రోగాల బారిన పడకుండా మంచి పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ ఆరోగ్య బోధకులు దస్థిరాం, సబ్‌యూనిట్ అధికారి సుధాకర్, మోహన్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు మనోహర్, ఉపాధ్యాయులు వైజయంతి, అనిత, గాయత్రి, విద్యార్థినులున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమే

- ఎంపీడీవో గోపాలకృష్ణ

నవతెలంగాణ-ఎడపల్లి

ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీలు సహజమేనని ఎడపల్లి ఎంపీడీవో గోపాలకృష్ణ అన్నారు. జాతీయ ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి (ఏపీవోగా) విధులు నిర్వహించి బదిలీపై కోటగిరి మండలానికి వెళ్తున్న గంగారాంను ఎడపల్లిలో ఘనంగా సన్మానించి సత్కరించి జ్ఞాపకాలను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, స్వరూప రాణి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, యూనియన్ ఎడపల్లి మండల అధ్యక్షులు ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు తల్లిపాలు తప్పనిసరి

- ఐసీడీఎస్ మండల పర్యవేక్షకురాలు వినోద
- తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఎడపల్లి : పుట్టిన బిడ్డకు తల్లి రెండు సంవత్సరాలపాటు క్రమం తప్పకుండా తల్లిపాలు తప్పనిసరిగా పట్టాలని, అప్పుడే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ బోధన్ ప్రాజెక్ట్ ఎడపల్లి మండల పర్యవేక్షకురాలు వినోద అన్నారు. మండలంలోని వడ్డేపల్లి గ్రామ పంచాయతీలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వినోద మాట్లాడారు.. మహిళలు పౌష్టికాహారంతో పాటు ఆకుకూరలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రసవ సమయంలో ఆశావర్కర్లు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు అందుబాటులో ఉండి గర్భిణీ మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సుఖప్రసవం కోసం ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఆశావర్కర్లపై ఉందని ఆమె గుర్తు చేశారు. అంగన్వాడీ కేంద్రాల వారీగా ఉన్న



ఎడపల్లి : మండల పర్యవేక్షకురాలికి సన్మానం

అంగన్వాడీ ఉపాధ్యాయులు గర్భిణీ మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి వారికి పౌష్టికాహారాన్ని క్రమంగా అందించాలన్నారు.

రోజువారిగా వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకోవాలని ఆమె అంగన్వాడీ ఉపాధ్యాయులను సూచించారు. సాధారణ కాన్పులు జరపాలన్నదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సూపర్‌వైజర్ వినోద గుర్తు చేశారు.

అనంతరం సూపర్వైజర్ వినోద, మంగల్‌పహాడ్ వడ్డేపల్లి గ్రామాల ఉమ్మడి ఎంపీటీసీ సభ్యురాలు అరుగుల వనజ నాగరాజు, ఉప సర్పంచ్ కోమటి సత్యం విజయ, గ్రామపంచాయతీ కార్యదర్శి గంగాధర్, స్థానిక మహిళలను అంగన్వాడీ కేంద్రాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు దేవ కుమారి, షబానా బేగం, మైనావతి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

బోధన్ : తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం 2వ రోజు బోధన్, సాలూర మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా రాజీవ్‌నగర్ తాండ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. కొప్పర్గ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. సాలంపాడ్ క్యాంప్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలపై తల్లులకు అవగా హన కల్పించారు. పిల్లలు పుట్టిన గంటకే తల్లిపాలు పట్టించాలని దాంతో తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సూపర్‌వైజర్ గంగవేణి పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు గోపిలక్ష్మీ, సౌజన్య, ఏఎన్ఎం సావిత్రి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మంగళ్‌పహాడ్‌లో..

మండలంలోని మంగల్‌పాడ్ గ్రామపంచాయతీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ ఉపాధ్యాయులు నిర్వహించారు. తల్లిపాల విశిష్టతను అంగన్వాడీ ఉపాధ్యాయులు గర్భిణులకు తెలిపారు. స్థానిక సర్పంచ్ బట్టు హనుమండ్లు మాట్లాడారు.

రెంజల్ : బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే ముర్రుపాలే శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి, స్థానిక సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సబ్‌సెంటర్లో బాలింత, గర్భిణులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి కరిపే రవీందర్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన పోచారం సురేందర్ రెడ్డి



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని బీసీ కాలనీలో బుధవారం రూ.30లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. 1984 నుండి ఏర్పాటు అయిన బీసీ కాలనీకి పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని, అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. బీసీ కాలనీలో అభయ ఆంజనేయ స్వామి దేవాలయానికి భూమిపూజ నిర్వహించారు. కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శంకర్ పటేల్, సర్పంచ్ పత్తి లక్ష్మణ్, వార్డుమెంబర్ దయానంద్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, మండల రైతు కన్వీనర్ కొల్లూరు కిషోర్ బాబు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ హమీద్, ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నాయకులు మధు, కోటగిరి విండో చైర్మన్ సిద్దు, నాయకులు జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

108 నూతన వాహనం ప్రారంభం..

మండల కేంద్రంలో పోచారం సురేందర్‌రెడ్డి 108 నూతన వాహనాన్ని కోటగిరికి కేటాయించడంతో జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అంబులెన్స్ పైలెట్లు కలీం, రాజు, వినోద్, టెక్నీషియన్స్ గంగారం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలపై అవగహన

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/తాడ్వాయి

సాధన సంస్థ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ప్రభుత్వ బాలుర పాఠశాలలో బాలల అక్రమ రవాణాపై, బాల్య వివాహాలపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధన సంస్థ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మండలంలో గల ప్రభుత్వ బాలుర పాఠశాలలో, కైలాష్ సత్యార్థి చైల్డ్రెన్స్ ఫౌండేషన్ సహాయంతో చేపడుతున్న ఆక్సెస్ టు జస్టిస్ ఫర్ ఆల్ ప్రోగ్రాం గురించి కమ్యూనిటీ సోషల్ మోబిలైజర్ రేఖ మాట్లాడుతూ.. బాలల అక్రమ రవాణా జరిగినట్టు తెలిసినా, చూసినా సంస్థ ప్రతినిధులకు, అలాగే సంబంధిత అధికారులకు తెలపాలని అన్నారు. అలాగే పిల్లలపై లైంగిక వేధింపులు, బాల కార్మికులు, బాల్య వివాహాలు, చదువు మానేసిన పిల్లలు, తప్పి పోయిన పిల్లలు, ఇంటి నుండి పారిపోయిన పిల్లలు కనబడితే సాధన సంస్థ ప్రతినిధులను సంప్రదించాలని వివరించారు.

తాడ్వాయి : సాధన సంస్థ ఆధ్వర్యంలో తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలల అక్రమ రవాణాపై, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యూసుఫ్ హుస్సేన్, సాధన సంస్థ కమ్యూనిటీ సోషల్ మోబిలైజర్ ప్రీతి, లేక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

బోరుబావి తవ్వకం పనులు ప్రారంభం



బోరుబావి తవ్వకం పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-జుక్కల్

మండల కేంద్రంలోని హరిజనవాడలో తీవ్ర నీటి ఎద్దడికి స్థానిక ఎమ్మెల్యే హన్మంత్ షిండే చొరవతో రూ.12 లక్షలు మంజూరు చేశారని స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం హరిజన కాలనీలో బోరుబావి తవ్వకం పనులను ప్రజాప్రతినిధులు పూజలు నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో విండో చైర్మెన్ శివానంద్, మాజీ మార్కెట్ చైర్మెన్ సాయాగౌడ్, వార్డు సభ్యుడు నాగ్‌నాథ్, బీఆర్ఎస్ నాయకులు నీలుపటేల్, బొల్లి గంగాధర్, శివాజీపటేల్, సురేష్, గంగారాం, శ్యాదుల్, సీతారం, రాము తదితరులు పాల్గొన్నారు.

వరిపై ఆశించే చీడపీడల నివారణపై అవగాహన



సదాశివనగర్ : వరి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం

నవతెలంగాణ-సదాశివనగర్/పెద్దకొడప్‌గల్

మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలోని మర్రి సంగారెడ్డి రైతు వరి పంటను జగిత్యాల, రుద్రూరు వ్యవసాయ వరి పరిశోధన కేంద్రాల శాస్త్రవేత్తల బృందం బుధవారం పరిశీలించారు. వరి పంటను ఆశించే చీడపీడలను ఏ విధంగా అరికట్టి అధిక దిగుబడులు సాధించవచ్చో రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల వరి నాటిన నుంచి మొదటగా వచ్చే ముగిపురుగు, ఉల్లికోడు, ఆకుముడుత లాంటి చీడపీడలను కార్బో ఫ్యూరాన్ 3జీ గుళికలను వాడుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు శేకల్లి బాలరాజ్, సొసైటీ డైరెక్టర్ బక్కన్నగారి భాస్కర్, ఏఈఓ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల సిద్ధిరాములు, రైతులు పయ్యావుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మొక్క జొన్న పంటల పరిశీలన..

పెద్దకొడప్‌గల్ : మండలంలోని శివపూర్ గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి నదీమ్ ఉద్దీన్ మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు మొక్కజొన్న పంటలను పండించే విధానంపై అవగాహన కల్పించారు. పంట చెనులో సాధారణం కంటే నీటి నిల్వ ఎక్కువగా ఉండరాదని తేమ శాతం తక్కువగా ఉండాలని అన్నారు. నిల్వ ఉన్న నీళ్లను పంట చెనులో నుంచి తీసివేసిన తర్వాత ఎకరానికి 20కిలోల యూరియా మ్యురేట్ ఆఫ్ పోటాష్ 10 కిలోలు బూస్టర్ డోస్‌గా వేసుకోవాలని పలు సూచనలు చేశారు.

కలిసికట్టుగా పని చేయండి.. విజయం కాంగ్రెస్‌దే

- బాన్సువాడలో కాంగ్రెస్ పార్టీ పాగ వేస్తుంది
- రాష్ట్ర నేత యలమంచలి శ్రీనివాస్‌రావు



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

కలిసికట్టుగా పనిచేస్తే విజయం మనదేనని కాంగ్రెస్ పార్టీ నేత, ఎంపీటీసీల ఫోరం మాజీ రాష్ట్ర కన్వీనర్ యలమంచలి శ్రీనివాస్‌రావు ధీమా వ్యక్తం చేశారు. నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని నందు పటేల్ రైస్‌మిల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండల పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమన్నారు. అలాగే రాష్ట్రంలోను ఇటు అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ డాక్టర్ కూనిపూర్ రాజారెడ్డి, దామరంచ సొసైటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, గిరిజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్‌సింగ్, మండలాధ్యక్షులు నందు పటేల్, నసురుల్లాబాద్ సర్పంచ్ అరిగే సాయిలు, బొమ్మన్ దేవ్‌పల్లి సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రానికి చెందిన చెట్టివార్ శ్రీనివాస్ ఇటీవల మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా మృతుని కుటుంబాన్ని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారాం పరామర్శించారు. ఆయన వెంట మద్నూర్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రమేష్ వట్నాల్ వార్, రవి తైదళ్వార్ తదితరులు ఉన్నారు.

బాలుడిని తల్లిదండ్రులకు అప్పగింత

నవతెలంగాణ-బోధన్

బెల్లాల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బేగరి శశాంక్ (14) అనే విద్యార్థి తనకు హాస్టల్‌లో ఉండడం ఇష్టం లేక ఈ నెల 1వ తేదీన రాత్రి 3గంటల సమయంలో గోడదూకి పారిపోయాడు. దాంతో ప్రిన్సిపాల్ పూర్ణచందర్ రావు, సిబ్బంది పలుచోట్ల గాలింపు చేపట్టారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో బాలుడు రాత్రి 10 గంటలకు తన తల్లికి ఫోన్‌చేసి బోధన్‌లో ఉన్నానని ఎవరికైనా పంపమని చెప్పినట్లు సమాచారం. దాంతో బాలుడి బంధువులు ప్రిన్సిపాల్‌కు సమాచారం అందించడంతో ఆయన సహాయంతో బస్టాండ్‌లో బాలుడిని పట్టుకుని పోలీసుస్టేషన్‌లో పోలీసులకు అప్పగించి, బాలుడి తల్లిదండ్రులకు అప్పగించారు. తనకు హాస్టల్‌లో ఉండి చదువుకోవడం ఇష్టంలేకనే పారిపోయానని బాలుడు చెప్పినట్లు ప్రిన్సిపాల్ పూర్ణచందర్‌రావు తెలిపారు. ఏదేమైనా బాలుడు తప్పిపోవడం మండలంలో కలకలం రేగింది.

సీఐ, ఎస్ఐలకు సన్మానం



సీఐ, ఎస్ఐలను సన్మానిస్తున్న సర్పంచ్‌లు

నవతెలంగాణ-లింగంపేట్

ఎల్లారెడ్డి సీఐ శ్రీనివాసులును, నూతనంగా లింగంపేట్‌కు వచ్చిన ఎస్ఐ ప్రభాకర్‌ను నల్లమడుగు, నల్లమందు తాండకు చెందిన సర్పంచులు మంగళవారం రాత్రి శాలువా కప్పి సన్మానించారు. తనిఖీల్లో భాగంగా లింగంపేట్‌కు ఎల్లారెడ్డి సీఐ శ్రీనివాసులు స్టేషన్‌కు వచ్చారు. అదేవిధంగా లింగంపేట్ ఎస్సై శంకర్ సిద్ధిపేటకు బదిలీకావడంతో ఆయన స్థానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగికి చెందిన ఎస్ఐ ప్రభాకర్ బదిలీపై లింగంపేట్‌కు వచ్చారు. మంగళవారం రాత్రి నల్లమడుగు, పెద్ద తండా సర్పంచ్ రవీందర్ నాయక్, నల్లమడుగు సర్పంచ్ లక్ష్మణ్, నల్లమడుగు పెద్దతండా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈశ్వర్ నాయక్, వార్డ్ మెంబర్ సంజీవులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంగమేశ్వర్, నల్లమడుగు గ్రామస్తులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఇరువురికి శాలువాలు కప్పి సన్మానించారు.

ప్రత్యేక రాష్ట్రంలో వైద్య సేవలు మెరుగు

- జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే

నవతెలంగాణ-బిచ్కుంద/మద్నూర్

వైద్యం, విద్య, వ్యవసాయ రంగంతో పాటు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని జుక్కల్ శాసనసభ్యులు, అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ హనుమంత్ షిండే అన్నారు. బుధవారం బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా మంజూరైన 108 వాహనాలను జెండా ఊపి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 108 సిబ్బంది ఎమ్మెల్యేను ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే హనుమంత్ షిండే మాట్లాడుతూ.. మాతా, శిశు, మరణాలను తగ్గిస్తూ రోడ్డు ప్రమాదాల బారినపడిన క్షతగాత్రులను కాపాడడానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనాలు మంజూరు చేశారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ మంజూరు చేసి వైద్య రంగానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. త్వరలోనే బిచ్కుంద ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడానికి అనుమతులు రానున్నాయని ఇక్కడ డయాలసిస్ సెంటర్ ప్రారంభించడం వలన ఎంతో మంది కిడ్నీ రోగులకు వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. 108 సిబ్బందికి వేతనాలు పెంచి వారి సేవలను గుర్తించామని అన్నారు. మద్నూర్‌లో డిగ్రీ కళాశాల మంజూరు చేసి బిచ్కుందలో మంజూరైన రోడ్డు విస్తరణ పనులు సెంట్రల్ లైటింగ్ పనులు త్వరలో మొదలవుతాయన్నారు. 32 కోట్లతో మద్నూర్, జుక్కల్, పెద్దకొడప్‌గల్, పిట్లం మండల కేంద్రాల్లో సెంట్రల్ లైటింగ్ పనులు మంజూరయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటరావు దేశాయ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బసవరాజ్ పటేల్, నాయకులు శ్రీహరిరాజు, సాయగౌడ్, నీళు పటేల్, బొల్లిగంగాధర్, మాధవరావు దేశాయ్, బొమ్మల లక్ష్మణ్, గణేష్ గోండా, డాక్టర్ రాజు, నాయకులు, ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

మద్నూర్ : జుక్కల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలో ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సల నిమిత్తం పెట్టిన ఖర్చుల డబ్బులు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా ఇప్పిస్తానని జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే తెలిపారు. బుధవారం డొంగ్లి మండలంలోని మదన్‌హిప్పర్గ గ్రామంలోని అశోక్ పటేల్ కుటుంబానికి రెండు లక్షల 50వేల రూపాయల చెక్కు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా మద్నూర్ మండల కేంద్రానికి చెందిన సునీతకు ఒక లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మదన్‌హిప్పర్గ సర్పంచ్ రాజు పటేల్, మద్నూర్ సర్పంచ్ సురేష్, బీఆర్ఎస్ పార్టీ మద్నూర్ అధ్యక్షులు బస్సీ పటేల్ బిచ్కుంద మండల రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ బసవంతరావు పటేల్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు లబ్దిదారులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

మాజీ మంత్రి పుట్టినరోజు వేడుకలు..

బోధన్ టౌన్ : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం మజీ మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శ న్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, రక్తదానం, అన్నదానం చేపట్టారు. కాంగ్రెస్ పాలనలో ఆయన చేపట్టిన సుపరిపాలన ప్రజల గుండెల్లో ఉంటుందన్నారు.

మాజీమంత్రి జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ..

బోధన్ : మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం సాలూర, బోధన్ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాలూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, హాస్పిటల్ సిబ్బందికి పండ్లను పంపిణీ చేశారు. హూన్స గ్రామంలోని శివాలయంలో అర్చన, పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అల్లె రమేష్, హున్సా సొసైటీ చైర్మన్ మంద ర్నా రవి, మాజీ ఎంపీటీసీ చీలా శంకర్, ఖాజాపూర్ అశోక్, ఇల్తెపు రమేష్, నాగరాజు, సొక్కం రవి, బుద్దె లక్ష్మణ్, రావుల లక్ష్మణ్, దేవరావు, గౌస్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

ఎడపల్లి : మండల కేంద్రంలో టీపీసీసీ కోశాధికారి, మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి 74వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పనులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. రానున్న రోజుల్లో బోధన్ నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి పొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి మరో మారు గెలు పొందుతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, ఎస్సీ సెల్ నిజామాబాద్ జిల్లా చైర్మన్ ఈరెంటి లింగం, సూరిబాబు, రత్నాకర్, ఐదేళ్ల నవీన్, బొబ్బిలి శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



బోధన్‌టౌన్ : రక్తదానం చేస్తున్న నాయకులు

రెంజల్ : కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్‌ఖాన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రెంజల్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాగభూషణంరెడ్డి, శంకర్‌గౌడ్, గంగాగౌడ్, జావీద్ ఉద్దీన్, ఇందిరా, బి.కవిత, సురేందర్‌గౌడ్, సాయిరెడ్డి, సిహెచ్.రాములు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

- డాక్టర్ వినయ్ కుమార్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెండజోల్ (నూలి పురుగుల నివారణ) మాత్రలను గురువారం నుంచి పంపిణీ చేయనున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు. ఒక సంవత్సరం నుంచి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్ర, 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర చొప్పున ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో వాటిని పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇటీవల గత నెలలో పంపిణీ చేయాల్సి ఉండగా వర్షాభావ కారణంగా వీటిని పంపిణీ చేయలేకపోయామని ఆయన అన్నారు. వైద్య సిబ్బందితోపాటు ఆశావర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. మండలంలో 19 సంవత్సరాలలోపు మగ పిల్లలు 6688, ఆడపిల్లలు 7590 మంది ఉన్నారని, ప్రతి ఒక్కరికి ఈ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఆరోగ్య విస్తీర్ణ అధికారి కరిపే రవీందర్ తదితరులున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-రాజంపేట్

మండల కేంద్రానికి చెందిన అంద్యాల స్వామి అనారోగ్యంతో చనిపోవడంతో ఆ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఎన్నారై బల్ల ఆంజనేయులు అనిల్ వారికి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆ డబ్బులను మాజీ ఎంపీటీసీ రవి చేతుల మీదుగా అందజేశారు.

పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

నవతెలంగాణ-రెంజల్

వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిని సారించాలని సర్పంచ్ రాజు బైండ్ల స్పష్టం చేశారు. బుధవారం వీరన్నగుట్ట గ్రామపంచాయతీలో పాలకవర్గ సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులు తమ సమస్యలపై పోరాటం చేయడం న్యాయమేనని, దాంతోపాటు గ్రామంలోని పారిశుధ్య పనులపై దృష్టిని సారించాలని ఆయన పేర్కొన్నారు. మల్టీపర్పస్ ఉద్యోగులు ప్రభుత్వ నిబంధనల మేరకు పనిచేయాలని, లేనియెడల తమతోటి పనులు కావు అనేవారు మాత్రం లిఖితపూర్వకంగా దరఖాస్తులను అందజేయాలన్నారు. సమావేశంలో పాలకవర్గ సభ్యులు శ్రీకాంత్, నర్సింలు, పద్మ, షకీరా బేగం, జబీం సుల్తానా, ఎంపీటీసీ గంగలత భూమేష్, గ్రామ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు స్పందన

నవతెలంగాణ-నసురుల్లాబాద్

మండలంలోని నెమ్లీ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్టు మండలాధ్యక్షుడు గునిగెరి హన్మండ్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కుషాల్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళుతూ పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తుందని, పీఆర్‌టీయూ టీఎస్ కృషి వల్లనే పీఆర్‌సీ అమలు సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు హన్మండ్లు, భూషణ్, వెంకటరమణ, శ్రీనివాస్, పలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణకు టీకాలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/రెంజల్

మండలంలోని రుద్రారాం, అల్మాజీపూర్ గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి బలరాజ్‌గౌడ్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, మహబూబ్, సాయిరెడ్డి, సాయిలు పాల్గొన్నారు.

నట్టల నివారణ మాత్రలు పంపిణీ..

రెంజల్ : మండలంలోని బోర్గం గ్రామంలో పశువులకు ఉచిత నట్టల నివారణ మాత్రలను బుధవారం పంపిణీ చేసినట్టు డాక్టర్ విట్టల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రెంజల్ సింగిల్ విండో చైర్మన్ మొయినుద్దీన్, బాబురావు, గోపాలమిత్ర యశ్వంత్, సిబ్బంది పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్ ఎక్కి జీపీ కార్మికుల నిరసన

నవతెలంగాణ-దోమకొండ

బీబీపేట మండల కేంద్రంలోని వారంతపు సంత ప్రాంతంలో గ్రామ పంచాయతీ కార్మికులు వాటర్ ట్యాంక్ ఎక్కి బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన చేయడంతో ఘటన స్థలానికి ఎస్ఐ సాయి రెడ్డి, ప్రజాప్రతినిధులు చేరుకొని వారిని సముదాయించారు.

ఏఎంసీ చైర్మన్‌గా హనుమంత్‌రెడ్డి



నియామకపత్రం అందజేస్తున్న ప్రభుత్వ విప్

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన పట్లూరి హనుమంత్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ నియామక పత్రాన్ని అందజేశారు. అంతకుముందు చైర్మన్‌గా పనిచేసిన భగవంతురెడ్డి మరణించడంతో వైస్ చైర్మన్‌గా పనిచేసిన హనుమంత్‌రెడ్డిని చైర్మెన్‌గా, వైస్ చైర్మన్‌గా పురం రాజమౌళిని నియమించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గాల్‌రెడ్డి, జడ్పీటీసీ పద్మ నాగభూషణం గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్లాబ్ పనులు ప్రారంభం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నాయకమ్మ గుడికి స్లాబ్ పనులను కామారెడ్డి అసెంబ్లీ ఇన్చార్జ్ వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. అనంతరం సంఘం సభ్యులు వెంకటరమణారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఇన్చార్జ్ శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు రెడ్డి గారి రమేష్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు పావని, ఉపాధ్యక్షురాలు ప్రమీల, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాజయ్య, నాయకులు, కార్యకర్తలు, మున్నూరు కాపు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ నియామకం

నవతెలంగాణ-భిక్కనూర్

జిల్లా రైతు సమన్వయ కమిటీ కన్వీనర్‌గా కాచాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్‌ను నియమిస్తూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నియామకపత్రాన్ని సుదర్శన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ.. రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తూ ప్రభుత్వ పథకాలు రైతులకు చేరే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గాల్‌రెడ్డి, జడ్పీటీసీ పద్మ నాగభూషణంగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని కళాశాలల గుర్తింపు రద్దు చేయాలి

నవతెలంగాణ-బోధన్‌టౌన్

అనుమతులు లేని కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం బోధన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలె నాగేష్ మాట్లాడుతూ.. బోధన్ పట్టణంలో అనుమతులు లేని, మౌలిక సదుపాయాలు లేని బీఎడ్ కళాశాలలో గుర్తింపును వెంటనే రద్దు చేయాలి, కళాశాలలను మూసివేయాలని కోరుతున్నామన్నారు.

నూతన అంబులెన్స్ ప్రారంభం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆస్పత్రి సూపరింటెండెంట్ రవీంద్ర మోహన్ బుధవారం నూతన అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబులెన్స్‌ను ఎల్లారెడ్డి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-దోమకొండ



మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ అధ్యాపకు రాలిగా బోధన చేస్తున్న డి.రజిత తెలంగాణ రాష్ట్ర లెక్చరర్స్ గెజిటెడ్ అసోసియేషన్ 475 రాష్ట్ర మహిళా సెక్రటరీగా నియమించిన సంద ర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్స్ బృందం సభ్యులు, సిబ్బంది బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ లెక్చరర్స్ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి.జయపాల్‌రెడ్డి, లెక్చరర్లు ఎ.వసంత్, జి.రాజు, కె.భానుప్రకాష్‌రావు, ఆసియా రోహిణి, గంగాధర్, సీనియర్ అసిస్టెంట్ గంగారం, సరిత, నసీమా పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ మండలానికి బదిలీపై వచ్చిన ఎస్సై సాయికుమార్‌ను కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. శాంతి భద్రత పరిరక్షణకు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, పట్టణ అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, నాయకులు అంకం రాజు, సిద్దా గౌడ్, ఆంజనేయులు, సిద్ధ రాములు, లింగారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యం సాధించేట్టు

విద్యాబోధన చేపట్టాలి

- తొలి మెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ



పిట్లం : శిక్షణలో మాట్లాడుతున్న ఎంఈవో

నవతెలంగాణ-విలేకరుల బృందం

పిట్లం : విద్యార్థులకు సామర్థ్యాల సాధనలో నైపుణ్యం సాధించేటట్టు విద్యా బోధన చేయాలని మండల విద్యాధికారి దేవిసింగ్, నోడల్ అధికారి విట్టల్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో తొలి మెట్టు మౌలిక భాష, గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని ప్రాథమిక స్థాయి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు తొలిమెట్టుపై మౌలిక భాష, గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమం ఎఫ్ఎల్ఎన్ ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, ఆంగ్లములలో రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయులు శిక్షణలో గ్రహించిన విషయాలన్నీ విద్యార్థులకు కనీస సామర్థ్యాలు పెంచే విధంగా ఉండాలని వారు అన్నారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రాగి జావా అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్‌రావు, శ్రీనివాస్, సీఆర్పీలు గౌస్, శ్రీధర్, ఉపాధ్యాయులు మాణిక్యరావు, సంతోష్‌రెడ్డి, ప్రమోద్ పటేల్, దేవిసింగ్, హర్షా తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : మండలంలోని ఆయా ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులకు బుధవారం నుంచి వారం రోజులపాటు తొలిమెట్టుపై శిక్షణ ఇచ్చినట్టు మండల విద్యాధికారి రామస్వామి తెలిపారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వారం రోజులపాటు తెలుగు, ఇంగ్లీష్, గణిత శాస్త్రంపై ఉపాధ్యాయులకు శిక్షణనిస్తామని వివరించారు. మొదటిరోజు తెలుగు సబ్జెక్టుపై ఉపాధ్యాయులకు బోధన విధానం, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన, ఎఫ్ఎల్ఎన్ అవగాహన కల్పించినట్టు తెలిపారు. ప్రతి సబ్జెక్టు రెండు రోజులపాటు సబ్జెక్ట్‌పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అవగాహన కల్పించడం వల్ల విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో డీఆర్పీ బాల్‌రెడ్డి, రాజ్‌కుమార్, నోడల్ అధికారి సాయన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధికి, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభం

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభించినట్టు మండల విద్యా శాఖ అధికారి దేవిసింగ్ తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణ

భిక్కనూర్ : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఫౌండేషనల్ లిటరసీ న్యూమరసి (తొలిమెట్టు)లో భాగంగా ఎంపీపీఎస్, యుపీఎస్ పాఠశాలలోని ఉపాధ్యాయులకు విద్యాబోధనపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు ఏ విధంగా బోధించాలని మెలకువలు, సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి వేణుగోపాల్ శర్మ, నిజామాబాద్ జిల్లా ఎఫ్ఎల్ఎన్ శ్రీపతి, కామారెడ్డి జిల్లా ఎఫ్ఎల్ఎన్ శ్రీనాథ్, ఆర్పీలు గోపికృష్ణ, లక్ష్మీనారాయణ రావు, నవీన్, మండల ఉపాధ్యాయులు, ఎంఐఎస్ పాపయ్య సీఆర్పీ ఈశ్వర్, మహేందర్, సత్యం, సీఓ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

28వ రోజుకు నిరవధిక సమ్మె

నవతెలంగాణ-విలేకరుల బృందం

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె బుధవారం 28వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేశారు.



నసురుల్లాబాద్ : సమ్మెలో కార్మికులు

ఎడపల్లి : మండల కేంద్రంలో సమ్మె కొనసాగుతోంది. గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం జీవో 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని, గ్రాంటు ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్ జంగం గంగాధర్, జేఏసీ నాయకులు రాజు, పండరి, కృష్ణ, లక్ష్మణ్, పాండు, కుంట సంతోష్, గరిగంట శ్రీనివాస్, పద్మావతి, పద్మ సాయమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి నిరసన..

రెంజల్ : పారిశుధ్య కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరవధిక సమ్మె 28వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికుల మండలాధ్యక్షులు ఫసియుద్దీన్, కార్యదర్శి బి.సాయిలు, గంగామణి, నక్క అనిత, పోతయ్య, లాలు, మక్కయ్య శంకర్, యాదగిరి, మండలంలోని పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : గ్రామపంచాయతీ కార్మికుల కనీస సౌకర్యాలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పీసీసీ డెలిగేట్ కూనిపూర్ రాజారెడ్డి, ఎంపీటీసీ ఫోరం రాష్ట్ర మాజీ కన్వీనర్ ఎలమంచిలి శ్రీనివాస్‌రావు, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు ప్రతాప్‌సింగ్ రాథోడ్ కోరారు. మండలంలోని బొమ్మన్‌దేవ్‌పల్లి చౌరస్తాలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నందు పటేల్, సొసైటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, నసురుల్లాబాద్ సర్పంచ్ అరిగే సాయిలు, బొమ్మన్ దేవ్‌పల్లి సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు శంకర్ నాయక్, మల్లేశం గౌడ్, మాజీ సర్పంచ్ శాంతయ్య, మండల కార్యదర్శి శివప్రసాద్, మైనారిటీ అధ్యక్షులు యూసఫ్, తుమ్ సాయగౌడ్ తదతరులున్నారు.

హరీష్ రావును కలిసిన తాడ్వాయి కార్మికులు..

తాడ్వాయి : మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు బుధవారం ఆర్థిక, వైద్యఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావును హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను విన్నవించారు. సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడుతానని తెలిపారు. అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు.

గీత కార్మికులు ఈతవనాలను కాపాడుకోవాలి

- బోధన్ ఆబ్కారీ శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రూప్‌సింగ్

నవతెలంగాణ-ఎడపల్లి



మొక్కలు నాటుతున్న సీఐ

గీత కార్మికులు ఈతవనాలను కాపాడుకోవాలని బోధన్ ఆబ్కారీ శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రూప్‌సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని మంగల్‌పహాడ్ గ్రామ శివారులో గల శ్మశానవాటికలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పెంపకం చేసిన ఈత మొక్కలను అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం పెద్దలు మొక్కలను నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ బట్టు హనుమాన్లు, ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు వనజ నాగరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెద్ద కొమురు గౌడ్, గౌడ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా లయన్స్ ఎన్నికలు

నవతెలంగాణ-పిట్లం

లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320-డి విటల్ ఫోకస్ 4జోన్, జిల్లా లయన్స్ గవర్నర్లు జనార్దన్‌రెడ్డి, బసవేశ్వర్ రావు ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి గానూ పిట్లం, నారాయణఖేడ్, రేగోడు మండలాల లయన్స్ ఎన్నికలు స్థానిక సాయిగార్డెన్‌లో మంగళవారం రాత్రి ఏకగ్రీవంగా నిర్వహించారు. పిట్లం, నారాయణఖేడ్, రేగోడు మండలాల లయన్స్ అధ్యక్షులుగా ఎస్వీ కిషన్, సాయికుమార్, సంగమేశ్వర్, సెక్రెటరీలుగా యూసుఫ్, జైపాల్‌రెడ్డి, చోటు మియా, ట్రెజరరీలుగా కాశిరెడ్డి, ప్రభాకర్‌గుప్తా, జయరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం గవర్నర్లు మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు సేవ దృక్పథంతో ఉండాలన్నారు. అనాథ, పేద, మధ్యతరగతి వారికి చేయూత అందించాలని, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పట్ల అంకిత భావంతో ఆదుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ శంకర్, జోన్ చైర్మన్లు పెద్దన్న, రాజ్‌కుమార్, ప్రోగ్రాం చైర్మన్ నారాయణరెడ్డి, కోచైర్మన్ శివకుమార్ సభ్యులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగుల ప్రవర్తనను గమనించాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

స్థానిక మారుతినగర్లోని స్నేహ సొసైటీ ఫర్ -రూరల్ రీకన్ స్ట్రక్షన్ వారి మానసిక వికలాంగుల పాఠశాలలో మానసిక వికలాంగుల తల్లిదండ్రుల సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి స్నేహ సొసైటి కార్యదర్శి యస్. సిద్దయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు మానసిక వికలాంగుల ప్రవర్తనను గమనించాలని, వారిలో ఏమైనా ప్రవర్తన సంబంధమైన సమస్యలుంటే వెంటనే తెలపాలని అన్నారు. పాఠశాలలో వారి ప్రవర్తనలో మార్పును తీసుకరావడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తారని తెల్పారు. మానసిక వికలాంగులకు అవసరమైన శిక్షణను ఇవ్వడానికి తల్లిదండ్రుల సహకారం చాలా అవసరమని అన్నారు. కార్యక్రమంలో మానసిక వికలాంగుల తల్లి దండ్రులకు ఉచిత బస్సుపాస్‌లను స్నేహ సొసైటీ ద్వారా పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, ప్రత్యేక విద్యా నిపుణులు విమల. ఆర్టీసీ సిబ్బంది బీసి మోహన్ రెడ్డి, లోకల్ ప్రాజెక్టు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

కొండూరు గ్రామంలో సర్పంచ్ అశోక్ ఆధ్వర్యంలో మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ఎలా పెంచాలో తగు సూచనలు చేశారు. త్వరలోనే కొండు గ్రామాన్ని ఆకుపచ్చ గ్రామంగా మారుస్తామని చెప్పారు.

ఎఫ్ఎల్ఎన్ శిక్షణను పరిశీలించిన డీఈవో

నవతెలంగాణ-ఆర్మూర్

ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి కార్యక్రమం అమలుపై ఉపాధ్యాయులకు తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టుకు రెండు రోజుల చొప్పున శిక్షణ ఇస్తున్నట్టు మండల విద్యాధికారి రాజగంగారం తెలిపారు. శిక్షణను విద్యాశాఖ అధికారి దుర్గా ప్రసాద్ పరిశీలించి మాట్లాడారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసినప్పుడు ఆశించిన ఫలితాలు రాబట్టేందుకు ఉపాధ్యాయుడు నిర్విరామంగా కష్టపడుతూ ఉండాలని అన్నారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ వెంకట్ నర్సయ్య, రిసోర్స్ పర్సన్స్ పద్మావతి, పోశెట్టి, లింగన్న, సాయి రెడ్డి, శ్రీనివాస్, లింబాద్రి పాల్గొన్నారు.

రేపు కార్మిక గర్జన : ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 4న హైదరాబాద్‌లో జరిగే కార్మిక గర్జన జయప్రదం చేయాలని నాయకులు కోరారు. స్థానిక ఎన్ఆర్ భవన్, కోటగల్లిలో బుధవారం ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక గర్జన నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎం.ముత్తన్న, ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డి. రాజేశ్వర్, నాయకులు జీ . గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ టికెట్ మాదిగలకు కేటాయించాలి

నవతెలంగాణ-బిచ్కుంద

మండల కేంద్రంలో జుక్కల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి మాదిగలకు కేటాయించాలని జాతికి చెందిన విద్యావేత్త, హెడ్‌మాస్టర్, సామాజిక సేవకుడు, బోయి సీతయ్యకు టికెట్ కేటాయించాలని కోరుతూ మాదిగల బల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, భాజాభజంత్రీలతో అంబేద్కర్ చౌక్ నుంచి బయలుదేరి కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెడ్మాస్టర్ సీతయ్య మాట్లాడుతూ.. జుక్కల్ సెగ్మెంట్‌లో నియోజకవర్గం రిజర్వుడు అయిన నాటి నుంచి మాదిగలకు అన్యాయం జరుగుతూనే ఉన్నదని, ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జుక్కల్ నియోజకవర్గం బీఆర్ఎస్ టికెట్ మాదిగలకు కేటాయించి న్యాయం చేయాలని అన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో ఎస్సీలకు రిజర్వుడు అయిన నాటి నుంచి ఇప్పటి వరకు మాల సామాజిక వర్గానికి చెందిన వారికే ఎనిమిది సార్లు టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలలో అవకాశం ఇచ్చారని తెలిపారు. జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతామని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు బక్కవార్ సాయిలు, నాక్కేవర్ దత్తు, శంకర్, గంగారాం, సాయిలు, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ అధికారులు తీరుపై నిరసన

హజీపూర్ తండా వాసుల రాస్తారోకో

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



మండలంలోని హజీపూర్ తండా గ్రామస్తులు బుధవారం ఎల్లారెడ్డి కామారెడ్డి ప్రధాన రహదారిపై ఫారెస్ట్ అధికారుల సీసీ రోడ్డుకు అనుమతి ఇవ్వటం లేదని రోడ్డుపై బైఠాయించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జగదాంబా, సేవాలాల్ గుడికి సీసీ రోడ్డువేస్తే ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఫారెస్ట్ అధికారులు అటవీ భూమిని ఆక్రమిస్తున్న పట్టించుకోకుండా గుడికి వేస్తున్న రోడ్డును మాత్రం అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రాస్తారోకో చేస్తున్న స్థలానికి పోలీసులు చేరుకొని నచ్చచెప్పారు. ఈ విషయంపై అటవీశాఖ అధికారి ఓంకారును అడగ్గా రోడ్డు వేస్తున్న స్థలం అటవీశాఖ ఆధీనంలో ఉందని గుడికి నిబంధనల ప్రకారం అనుమతి తీసుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు.

ఎస్టీ రిజర్వేషన్ కోసం రాస్తారోకో



నవతెలంగాణ-సదాశివనగర్

మండ లంలోని పద్మాజివాడి చౌరస్తాలో ఎస్టీ రిజర్వేషన్ కోసం లభాన (కాయితి) లంబాడీలు బుధవారం రాస్తారోకో నిర్వహించారు. పోడుభూముల పట్టాలు, యస్.టి రిజర్వే షన్, ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షుడు తాన్ సింగ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమర్‌సింగ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు బంతి లాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలలో అకాడమిక్ వాతావరణం నెలకొల్పాలి

- యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎం.యాదగిరి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో అన్ని విద్యాసంస్థలలో అకాడమిక్ వాతావరణాన్ని నెలకొల్పాలని, కోవిడ్ కాలంలో విద్యావ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని కళాశాల యజమానులు దార్శనికతతో దాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి సూచించారు. బుధవారం తెలంగాణ యూనివర్సిటీ లోని అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. యాదగిరి హాజరై మాట్లాడారు. తరగతి గదిలో ఆరోగ్యకరమైన సజీవ సంబంధాలు ఉండే వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. కోవిడ్ కాలంలో విద్యావ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని కళాశాల యజమానులు దార్శనికతతో దాన్ని పునరుద్ధరించాలని పేర్కొన్నారు. అర్హులైన విషయ నిపుణులను ఎంపిక చేసుకొని విశ్వవిద్యాలయం నుండి అనుమతి పొందాలని పేర్కొన్నారు. ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ గంటా చంద్రశేఖర్ మాట్లాడుతూ కళాశాలల బకాయిలను సకాలంలో చెల్లించాలని కళాశాలలో పటిష్టమైన ల్యాబ్, గ్రంథాలయ సౌకర్యాలను పునరుద్ధించాలని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో అకస్మాత్తుగా తనిఖీలు ఉంటాయని నిబంధనలు పాటించని కళాశాలపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ డాక్టర్. అతిక్ సుల్తాన్ గోరి, 60కి పైగా కళాశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్, జీవనభృతి రూ. 2016 వెంటనే ఇవ్వాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాష్ట్ర క్యాబినెట్ ప్రకటించిన ఆసరా పెన్షన్ జీవనభృతి రూ 2016/- వెంటనే ఇవ్వాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చింత భూమేశ్వర్ డిమాండ్ చేశారు. బీడీ కార్మికులందరికీ, కమిషన్ దార్లకు జీవనభృతి ఇస్తామని రాష్ట్ర ఐ.టి శాఖ మంత్రి కే.టి రామారావు ప్రకటించారని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బి భూమన్న, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చింత భూమేశ్వర్, బి.సూర్య శివాజీ అన్నారు. కోట గల్లీలోని ఎన్ఆర్ భవన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పోరాటాలవల్లనే బీడీ కార్మికులకు, కమిషన్ దార్లకు జీవనభృతి ప్రకటించిందన్నారు. వీరితోపాటు బీడీకంపెనీలో పనిచేసే మిగితావారికి ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవనభృతి ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర సహాయం కార్యదర్శి ఖాజామోనుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జేపి గంగాధర్, జిల్లా ఉపాధక్షులు ఎం.శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపైనే పశువులు

- తృటిలో తప్పుతున్న ప్రమాదాలు
- పట్టించుకోని పోలీసులు, అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రోడ్లపై తిరుగుతున్న పశువులవల్ల ప్రజల ప్రాణాల మీదికి వస్తోంది. తృటిలో పెను ప్రమాదాల అంచుకు వెళ్తున్నారు. ఇందల్‌వాయి మండల కేంద్రంలో జాతీయ రహదారులపై సర్వీస్ రోడ్లపై ఎక్కడ చూసినా పశువుల మందలే కనబడుతున్నాయి. పశువులను ర్‌నుగోలు చేసి ఇష్టారాజ్యంగా వదిలి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఎక్కడ పడితే అక్కడే రోడ్ల మధ్యలోనే పశువుల మందలు ఉంటున్నాయి. అ సమయంలో రాకపోకలు సాగించే వాహనదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. వీటితో పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.ఇలాంటి ఘటనలో కాళ్లు విరిగిపోయి వికలాంగులై, ఇతరత్రా గాయాలైన ఘటనలు లేకపోలేదు. గతవారం సాయంత్రం సమయంలో బోధన్ నుండి హైదరాబాద్‌కు వేళ్తున్న ఒక కారు ఇందల్‌వాయి మండల కేంద్రంలోని జాతీయ రహదారి 44 బ్రిడ్జివద్ద అకస్మాత్తుగా ఒక పశువు రాహదరిపైకి రావడంతో ఒకే సారి వాహనంతో పశువు ఢీకొనడంతో కొద్ది దూరంలో పైకి ఎగిరి పశువు కిందపడి మృతి చెందింది. కారులో ఉన్న ముగ్గురు తృటిలో తప్పించుకున్నా వాహనం నుజ్జునుజ్జు అయింది. కారులో ఉన్న ఒకరికి గాయాలపాలయ్యారు. రోడ్లపై తిరిగే పశువులను పట్టుకుంటామని హెచ్చరించినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. జాతీయ రహదారులపై పశువులను తీసుకుని రావద్దనే ఆదేశాలు ఉన్న అధికారులు పట్టించుకోకుండా ఉండటమే ప్రమాదాలకు కారణమౌతున్నాయి. రోడ్లపై పశువులు వదిలేసిన యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నధికారులు ఏం చేస్తారో వేచి చూడాలి .



ప్రమాదానికి గురైన ఆవు



రద్దీప్రాంతంలో ఉన్న పశువులు

మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

- కళాశాలలకు సొంత వసతి గృహాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయాలని కళాశాలలకు సొంత వసతి గృహాలను ఏర్పాటు చేయాలని, కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్యు) ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించి తాహాసిల్దార్ కార్యాలయం లో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అషూర్ మాట్లాడుతూ డిచ్ పల్లి మండల కేంద్రం మూడు జిల్లాలకు, నాలుగు మండలాలకు కేంద్రంగా విద్యార్థులకు దగ్గరలో ఉందని, వెంటనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు. ఇతర ప్రాంతాలనుంచి వచ్చే విద్యార్థులకు హాస్టల్ లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. వెంటనే బాల బాలికల కళాశాల సొంత వసతి గృహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూత్రశాలలు లేకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు సిద్దు, సాయి తేజ, నాయకులు హేమంత్, వైష్ణవి, నమిత, జోష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ ఎన్ఆర్ఐల సమస్యలపై పోరాటం చేస్తాం

నవతెలంగాణ-ఆర్మూర్

బీసీ ఎన్ఆర్ఐల సమస్యలపై నిర్విరామ పోరాటం చేస్తామని కత్తర్ ఎన్నారై బీసీ సంఘం మండల అధ్యక్షులు బట్టు ప్రశాంత్ అన్నారు. బీసి ఎన్ఆర్ఐలకు ఎటువంటి సమస్యలు వచ్చిన వారికి అండగా ఉంటానని, ఎల్లవేళలా బిసి సంక్షేమ సంఘం కోసం పాటుపడతారని బట్టు ప్రశాంత్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్నారై కువైట్ అధ్యక్షులు బట్టు స్వామి ఎన్ఆర్ఐ బీసీ అధ్యక్షులు గురాయి రాజేంధర్ ఎన్ఆర్ఐ బీసీ కతర్ ఉపాధ్యక్షులు, ఎలుక మరాఠీ రాము గౌడ్, ఎల్లల మహేష్, బీసీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమిలేదు



టీడీపీ ఆవశ్యకతను వివరిస్తున్న నాయకులు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమిలేదని, కేవలం తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధే కనిపిస్తుంది తప్ప తెలంగాణలో ఏ అభివృద్ధి జరగలేదని టిడిపి నిజామాబాద్ అర్బన్ ఇంఛార్జి వినోద్ కుమార్ అన్నారు. నిజామాబాద్ నగరంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్ 30, 31వ డివిజన్ ఆటోనగర్ ప్రాంతంలో ఇంటింటికి తిరిగి, తెలుగుదేశం పార్టీ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కల్లేడ గంగాధర్,మైనారిటీ అధ్యక్షులు అహ్మద్, శంకర్ ముదిరాజ్, అర్సపల్లి అశోక్, నవటే నర్సయ్య,కలీమ్, ఇమ్రాన్ చహుష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మాజీ మంత్రి పి. సుదర్శన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ భవన్‌లో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్‌బిన్ హందాన్, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశవేణు పాల్గొన్నారు. సాగునీటి, విద్య, వైద్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు పాణహిత-చేవెళ్ల ప్యాకేజీ 20 ,21 ద్వారా మంచిర్యాల రిజర్వాయర్‌కు 800 కోట్లు కేటాయించారని అన్నారు. అలీసాగర్ ఎత్తిపోతలు, నిజాంసాగర్ ఆధునీకరణ చేసిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి అని తెలిపారు. జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

సిరికొండ: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మాజీ భారీ నీటిపారుదల శాఖ మంత్రి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బుస జనార్ధన్, సామెల్, రాంరెడ్డి, రమేష్, బండారి నరేష్, బొర్రన్న, బాలాజీ, నర్సారెడ్డి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: రూరల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతి రెడ్డి హైదరాబాద్‌లో సుదర్శన్‌రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

నవీపేట్: మండలంలో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి 75వ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జిల్లా నాయకులు ఆర్ఆర్ గార్డెన్‌లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు తాహెర్ బిన్ హందాన్, గడుగు గంగాధర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇప్పటికీ ఆయన చేసిన అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతకుముందు పంచాయతీ కార్మికులకు భోజనాలు పెట్టారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సుధాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి సాయరెడ్డి, రవి, భగవాన్, బాబు, మూస, జబీర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు

నిధుల మంజూరు పత్రం అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లి కుమ్మరి సంఘం-1 కమ్యూనిటీ హాల్‌లో అదనపు గదుల నిర్మాణం కోసం నిధుల మంజూరు పత్రాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు బుధవారం అందజేశారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కృషితో కుమ్మరి సంఘం-1కు రూ.3లక్షలు మంజూరయ్యాయి. మంజూరు పత్రాన్ని సర్పంచ్ మారు శంకర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఆరెల్లి నవీన్ గౌడ్ చేతుల మీదుగా సంఘ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కుంట ప్రతాపరెడ్డి, రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ కొమ్ముల రాజేందర్, నాయకులు, కార్యకర్తలు, కుమ్మరి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా పింగళి వెంకయ్య వర్ధంతి

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలోని కిడ్స్ పార్క్ పాఠశాలలో బుధవారం జాతీయ పతాకం రూపకర్త, తెలుగు జాతి ముద్దు బిడ్డ పింగళి వెంకయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆసిఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆర్మూర్

ఇష్టానుసారంగా నడుస్తున్న సివి రామన్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ నవనిర్మాణ విద్యార్థి సేన జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ సూపరింటెంట్ అధికారికి బుధవారం వినతి పత్రాన్ని అందించారు. ఆ కళాశాల నిబంధనలకు వ్యతిరేకంగా కమర్షియల్ కాంప్లెక్స్‌లో నడుపుతూ విద్యార్థులకు కనీసం బాత్రూం వసతులు కూడా కల్పించకుండా డిగ్రీ విద్యార్థులతో క్లాసులు నడుపుతూ విద్యార్థులతో చెలగాటమాడుతున్నారని అన్నారు. వెంటనే సీజ్ చేసి కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాధిత విద్యార్థి సంజయ్, టీఎన్వీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆటోల్లో స్పీకర్స్ పెడితే చర్యలు తీసుకుంటాం

- ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్
- 15 స్పీకర్ల తొలగింపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ వర్ని చౌరస్తాలో బుధవారం ట్రాఫిక్ పోలీసులు వాహనా తనిఖీలు నిర్వహించారు. ఆటోలో స్పీకర్లు పెట్టుకున్న 15 వాహనాలకు ఫైన్ విధించారు. జరిమానాలు విధించడమే కాకుండా నియమ నిబంధనలను పాటించాలని అవగాహన కల్పించారు. నిబంధనలను పాటించని 15 వాహనాల స్పీకర్లను తొలగించి జరిమానాలు విధించి చర్యలు తీసుకుంటామని ఆటోవాలాలకు హెచ్చరించారు. ఆటోలో ఎక్కువ మందిని ఎక్కించుకున్నా, డ్రైవర్ పక్కన ప్యాసింజర్స్ ఉన్నా ఫైన్ వేస్తామని పోలీసులు హెచ్చరించారు. ఈ తనిఖీలలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు లేని చోట నాటిస్తాం

- సర్పంచ్ సతీష్ రావు, కార్యదర్శి కిషన్ రావు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల కేంద్రంలోని నడ్పల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాహదరుల వేంట ఇరువైపులా మొక్కలు లేని చోట మొక్కలను పాటిస్తామని సర్పంచ్ కులాచరి సతీష్ రావు, గ్రేడ్ వన్ కార్యదర్శి కిషన్ రావు లు అన్నారు. బుధవారం రైల్వేస్టేషన్ ప్లాంటేషన్ రైల్వే ట్రాక్ సమీప కాలనీ వాసులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలే కీలకమని ప్రతి ఒక్కరూ తమ నివాస గృహాల వద్ద,రాహదరులపై మొక్కలను నాటి దానిని సంరక్షించడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎవరికైనా మొక్కలు అవసరం ఉంటే గ్రామ పంచాయతీ లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమం లో వార్డు సభ్యులు రాజేందర్, రాజు, డిచ్‌పల్లి మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.